# కోస్గి అత్యల్పం..కొత్తపల్లి అత్యధికం



కొడంగల్, డిసెంబర్ 1: కొడంగల్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,36,625మంది ఓటర్లు కాగా, పురుషులు 96,403 మంది, స్త్రీలు 97,537మంది ఉన్నారు. మొత్తంగా 1.93, 940మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొగా 81.96శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన కొత్తపల్లి మండల కేంద్రంలో అత్యధికంగా 94.69 శాతం, కోస్గి పట్టణ కేంద్రంలో అత్యల్పంగా 60.02శాతం పోలింగ్ నమోదైంది. కొత్త ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. గతంలో పోలింగ్ కేంద్రాల్లో 10 గంటల తరువాత ఓటర్ల రద్దీ ఉండేదని, కానీ ఈ సారి ఉదయం పోలింగ్ ప్రారంభం కాకముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరడం కనిపించింది. నియోజకవర్గంలోని బొంరాస్‌పేట మండలం తుంకిమెట, మద్దూర్ మండలంలో పోలింగ్ రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. మధ్యాహ్నం వీవీప్యాడ్‌లు మొరాయించడంతో ఓటింగ్‌కు అంతరాయం ఏర్పడి ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు. ఆదివారం పరిగి పట్టణంలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ రోజు ఓటు వేసేందుకు దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు స్వస్థలాలకు చేరుకోవడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. శుక్రవారం ఓటర్లు తిరుగు ప్రయాణమయ్యారు.

### పరిగిలో 76.70శాతం పోలింగ్

పరిగి, డిసెంబర్ 1: పరిగి నియోజకవర్గంలో 76.70శాతం పోలింగ్ జరిగింది. నియోజకవ ర్గంలో మొత్తం ఓటర్లు 2,59,422 మంది ఉండగా వారి లో పురుషులు 1,31,163 మంది, మహిళలు 1,28,250 మంది, ఇతరులు 9 మంది ఉన్నారు. గురువారం జరిగిన పోలింగ్ సందర్భంగా పురుషులు 1,00,519 మంది, మహిళలు 98,466 మంది, ఇతరులు ఒకరు, మొత్తం 1,98,986 (76. 70శాతం) మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉదయం 7 నుంచి సాయం త్రం 5 గంటల వరకు పోలింగ్ సమయం ఉండగా కొన్నిచోట్ల రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది.

## పోలింగ్ సరళిపై ఎమ్మెల్యే ఆరా



పూడూరు మండల నాయకులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డి

పరిగి, డిసెంబర్ 1:అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గత 50 రోజులుగా తీరిక లేకుండా ప్రచారంలో మునిగితేలిన పరిగి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి పోలింగ్ ముగియడంతో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ సరళిపై ఆరా తీస్తూ గడిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరిగిలోని నివాసంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయా మండలాల పరిధిలోని గ్రామాలలో నమోదైన పోలింగ్, పార్టీకి ఎంత మేరకు ఓట్లు పడనున్నాయన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా పరిగిలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలి



కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్‌డేను నిర్వహిస్తున్న వైద్యులు

కులకచర్ల, డిసెంబర్ 1 : ఎయిడ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ డేను నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 1న ఎయిడ్స్ డేను నిర్వహిస్తారని, ప్రజలకు ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ఐవీ కి వ్యతిరేకంగా పోరాడటం కోసం కార్యక్రమాలను నిర్వహిస్తారని అన్నారు. హెచ్ఐవి సోకిన మొదట్లో జ్వరం, చలి, ఒళ్లు నొప్పులు, స్కిన్‌ర్యాశ్, గొంతులో మంట, తల నొప్పి, వికారం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. సాధారణంగా వచ్చే ఫ్ల్యూలక్షణాలు పోలిఉంటాయి. తరువాత దశలో వీటితో పాటు నైట్ స్వెట్స్, మాటి మాటికి వచ్చే జ్వరం, నీరసం, వాంతులు, బరువు తగ్గడం, ఓరల్, వజైనల్ ఇన్‌ఫెక్షన్స్ వంటివి వస్తాయని తెలిపారు. అయితే టెస్ట్ చేయించుకుంటే తప్పా ఎవరికి హెచ్ఐవీ ఉన్నట్లు తెలియదన్నారు. ముఖ్యంగా ఒకరికంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వలన, రక్తమార్పిడి వలన, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజీల వలన ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారని కాని శక్తివంతమైన ఏఆర్ట్ మందులు, ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసే మందులు ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ (రక్తపోటు) లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలికంగా నియం త్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహరిస్తారు. ఇది హెచ్ఐవీ అనే వైరస్ వలన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, శివానీ, రత్నలత, ఏఎన్ఎం సుజాత, వెంకటమ్మ, జ్యోతి, జంగమ్మ, మైబమ్మ, ఆశకార్యకర్తలు, యాదమ్మ, పెరుగు యాదమ్మ, పుష్పలత, ఊర్మిల, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి విగ్రహానికి వెండి తొడుగుకు విరాళం

కులకచర్ల, డిసెంబర్ 1 : మండల కేంద్రంలోని అయ్యప్పకొండపై పూజలందుకుంటున్న హరిహర పుత్ర అయ్యప్పస్వామికి వెండి తొడుగు చేయించేందుకు కులకచర్ల గ్రామానికి చెందిన బండని ఆంజనేయులు గౌడ్ రూ.2,10,000 విరాళం అందించారు. ముందుగా వెండి తొడుగు చేయడానికి మహబూబ్‌నగర్ తయారీదారుకు రూ. 50వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్‌ను అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల వెంకట్‌రాంరెడ్డి గురుస్వామి, ఈశ్వరయ్యగురుస్వామి, సతీశ్‌కుమార్ గురుస్వామి అభినందించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు గణేశ్ గురుస్వామి, బాలయ్య, వెంకటయ్య, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు యువకుడి మృతి

దోమ, డిసెంబర్1: ప్రమాదవశాత్తు మైస నరేశ్ అనే యువకుడు మృతి చెం దిన ఘటన మండల పరిధిలోని లింగనపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మైస నరేశ్ (23) గురువారం రాత్రి అన్నం తిని నిద్రపోయాడు తెల్లవారి చూస్తే ఇంట్లో లేకపోవడంతో గ్రామంలోని పొలాల దగ్గరకు వెళ్లి వెతకగా కర్ణమోని బావిలో మృతదేహం లభించినట్లు తెలిపారు. పొలానికి వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెంది ఉంటాడని వారు పేర్కొన్నారు. నరేశ్ మృతిపై ఎవరిపై ఎలాంటి అనుమానం లేవని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

APSFC

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్, LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)
రంగారెడ్డి (వెస్ట్) శాఖ

## ఇ-వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం, 2002 క్రింద చర/స్థిరాస్తుల అమ్మకం
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)&9(1)తో చదువబడు]

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన చర/స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీత/లు మరియు ష్యూరిటీ/లు నుండి దిగువ వివరించిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా''** మరియు **''అక్కడ ఏమున్నదో అదే''** మరియు **''ఎటువంటి అవలంబన లేని''** ప్రాతిపదికన **05-01-2024**న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు ష్యూరిటీలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు సెక్యూర్డ్ ఆస్తుల కొరకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు దిగువ తెలియజేయబడినవి:

| రుణగ్రహీత/ హామీదారు | 31-10-2023 నాటికి రుణ బకాయి మొత్తం (రూ. లక్షలలో) | ఆస్తి /వివరణ | డిమాండ్ నోటీస్ తేది | స్వాధీనతా తేది | రిజర్వు ధర (రూ. లక్షలలో) | బయానా (రూ. లక్షలలో) | బిడ్ గుణకాల మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| **రుణగ్రహీత: M/s. అన్నదాత ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దానిని ఏకైక ప్రొప్రయిటర్: శ్రీ కనకం శివ శంకర్,** షాప్ నెం. 2/2/288, గ్రౌండ్ ఫ్లోర్ (సగం పోర్షన్), కొడంగల్ రోడ్, తాండూర్, వికారాబాద్ జిల్లా-501 141. **ష్యూరిటీ: శ్రీ కనకం శివ శంకర్,** తండ్రి: చంద్రశేఖర్, 8-6-73, హనుమాన్ స్ట్రీట్, తాండూర్, రంగారెడ్డి, తెలంగాణ-501 144. | 123.81 | **(a)** హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 32 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమితోపాటు కామన్ ఏరియాలతో సహా 1300 చ.అడుగుల విస్తీర్ణం, ''శ్రీ సాయి లలిత ఆండాల్ కమర్షియల్ కాంప్లెక్స్'' నాలుగవ అంతస్తులో **ఆఫీస్ స్పేస్ నెం. 401**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఆఫీస్ స్పేస్ నెం. 403, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: లిఫ్ట్/స్టెయిర్‌కేస్ మరియు ఆఫీస్ స్పేస్ నెం. 402. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భవనం, దక్షిణం: 12 అడుగుల లేన్, తూర్పు: 60 అడుగుల మెయిన్ రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి. | 22.08.2019 | 02.03.2020 | 73.84 | 9.23 | 0.50 |
| | | **(b)** హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 23 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్యవాటా భూమితోపాటు కామన్ ఏరియాలతోసహా 900 చ.అడుగుల విస్తీర్ణం, ''శ్రీ సాయి లలిత ఆండాల్ కమర్షియల్ కాంప్లెక్స్'' నాలుగవ అంతస్తులో **ఆఫీస్ స్పేస్ నెం. 402**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఆఫీస్ స్పేస్ నెం. 404, దక్షిణం: ఖాళీ, తూర్పు: లిఫ్ట్/స్టెయిర్‌కేస్ మరియు ఆఫీస్ స్పేస్ నం. 401, పడమర: పొరుగువారి ఆస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భవనం, దక్షిణం: 12 అడుగుల లేన్, తూర్పు: 60 అడుగుల మెయిన్ రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి. | 22.08.2019 | 02.03.2020 | 51.12 | 6.40 | 0.50 |
| | | **(c)** హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527, 527/1, 527/2 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 35 చ.గజాల అవిభాజ్యవాటా భూమితోపాటు కామన్ ఏరియాలతోసహా 1400 చ.అడుగుల విస్తీర్ణం,''శ్రీ సాయి లలిత ఆండాల్ కమర్షియల్ కాంప్లెక్స్'' నాలుగవ అంతస్తులో **ఆఫీస్ స్పేస్ నెం. 404**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: ఫ్లాట్ నెం. 401 మరియు 402, లిఫ్ట్/స్టెయిర్‌కేస్, తూర్పు: ఆఫీస్ స్పేస్ నెం. 403, పడమర: పొరుగువారి ఆస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: 15 అడుగుల రోడ్, తూర్పు: 60 అడుగుల రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి. | 22.08.2019 | 02.03.2020 | 79.52 | 10.00 | 0.50 |
| **ష్యూరిటీ: శ్రీ కనకం శివ శంకర్,** తండ్రి: చంద్రశేఖర్, 8-6-73, హనుమాన్ స్ట్రీట్, తాండూర్, రంగారెడ్డి, తెలంగాణ-501 144. | | రంగారెడ్డి జిల్లా, తాండూర్ మున్సిపాలిటీ, షాహీపూర్ వద్ద గల 3 పాలిషింగ్ మెషీన్లు మరియు ఒక కటింగ్ మెషీన్‌తో RCC రూఫ్‌తో 855 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన షాహీపూర్ యొక్క సర్వే నెం. 84/Eలో 726 చ.గజాల విస్తీర్ణం, లేబర్ రూములతో పాలిషింగ్ షెడ్ యావత్తులో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్ మరియు సరిహద్దులు: ఉత్తరం: సీతారామయ్య ప్లాట్, దక్షిణం: శెరి 2-0 & సర్వే నెం. 84/Eలో భూమి, తూర్పు: సర్వే నెం. 84/Eలో మిగిలిన భూమి మరియు పడమర: కొడంగల్ నుండి తాండూర్ రోడ్. | 22.08.2019 | 02.03.2020 | 145.20 | 18.15 | 1.00 |

అమ్మకం నిర్ణయం గౌరవనీయ DRT, హైదరాబాద్ సమక్షంలో పెండింగ్‌లో ఉన్న S.A.No.63/2023లో తుది ఫలితానికి లోబడి ఉంటుంది.
**ఇ-వేలం తేదీ & సమయం:** ఇ-వేలం **05-01-2024**న **ఉ॥ 11.00 గం. నుండి మ॥ 12.45 గం. వరకు** 5 నిమిషాల సమయంగల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో పోర్టల్: **https://www.bankauctions.in** ద్వారా జరుగుతుంది.
వేలంలో పాల్గొనుటకు మరియు తమ బిడ్లను దాఖలు చేయుటకు ముందు వెబ్ పోర్టల్స్: **http://esfc.telangana.gov.in** మరియు **https://bankauctions.in**లో లభించే ఇ-వేలం సవివరమైన నియమ నిబంధనలను చూడవలసిందిగా కాగోరు బిడ్డర్లు సూచించబడుతున్నారు. ప్రతి టెండరుదారు అమ్మకం కొరకు నియమ నిబంధనలను అంగీకరించినట్లుగా భావించబడతారు.
**బయానాను దిగువ ఖాతా: కెనరా బ్యాంక్, అబిడ్ రోడ్ శాఖ, అకౌంట్ నెం. 30291010002190 (IFSC కోడ్: CNRB0013029)లో NEFT/RTGS ద్వారా చెల్లించాలి.**
**బయానాతోపాటు టెండరు ఫారం స్వీకరణకు ఆఖరి తేది: 03-01-2024న సా॥ 5.00 గం.**
ఇ-వేలం టెండరు ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ **https://esfc.telangana.gov.in** మరియు **https://bankauctions.in**లో లభిస్తుంది. ఏవేని తదుపరి వివరాలు/స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారిని **మొబైల్ నెం: 9959100428**పై సంప్రదించవచ్చును.

**ప్రదేశం: హైదరాబాద్**
**తేది: 29-11-2023**

**సం/- అధీకృత అధికారి**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ**
**రంగారెడ్డి (వెస్ట్) శాఖ**

ISO

**5-9-194, చిరాగ్ అలీ లేన్, P.B. No: 165, హైదరాబాద్-500 001.**
**9866512501, 040 – 23201646, 23202550, 23202551, Fax :(040)-23202972**
**e-mail: rrw-general@tgsfc.in**